RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 117 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | బుధవారం , ఏప్రిల్ 16 , 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :117 | Rangareddy | Editor: Ganji Venkatesh | Wednesday, April 16, 2025 | Pages:8 | Price: 3/-

## రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

- అనేకకార్యక్రమాలు అమలుచేసి చూపాం
- సిఎల్‌పి సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఏప్రిల్15(పద్మక్రాంతి):

3 లో

## ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే



### ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్15(పద్మక్రాంతి): దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్ర-స్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలలని ఆయన సూచించారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ...ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన

మిగతా 3 లో

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

- మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన



హైదరాబాద్,ఏప్రిల్15(పద్మక్రాంతి): రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే

మిగతా 3 లో

## ఇందిరమ్మ లబ్ధిదారులకు శుభవార్త

### తొలివిడతలో 12 మందికి చెక్కుల పంపిణీ

హైదరాబాద్,ఏప్రిల్15(పద్మక్రాంతి):



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019 మంది లబ్ధిదారులకు విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదటి విడతలో 70,122 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, ఇందులో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న 2,019 మందికి ఈ నిధులను అందించింది. ఇప్పటివరకు 13,500 ఇళ్లు గ్రౌండింగ్ పక్రియను పూర్తి చేసుకున్నాయి. ఈ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు అనే కలను సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా శ్లాబ్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మీరే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్

మిగతా 3 లో

## హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ షాక్

### 200 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేత

న్యూయార్క్,ఏప్రిల్15(పద్మక్రాంతి):




అమెరికాలోని ట్రంప్ సర్కారు.. కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హార్వర్డ్ యూనివర్సిటీకి స-ుమారు రెండు వందల కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేసింది. ఆ మొత్తం నిధుల్ని సీజ్ చేసినట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. శ్వేతసౌధం విధించిన డిమాండ్లను యూనివర్సిటీ అంగీకరించలేదన్న కారణంతో ఆ వర్సిటీకి అందాల్సిన నిధుల్ని నిలిపివేశారు. వారం క్రితం హార్వర్డ్ వర్సిటీకి కొన్ని డిమాండ్ల జాబితాను వైట్‌హౌజ్ పంపింది. క్యాంపస్‌లలో యూద వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్వేత సౌధం కోరింది. దీనిలో భాగంగా వర్సిటీ- పరిపాలనా మార్పులు చేయాలని సూచించింది. సిబ్బందిని అద్దె తీసుకునే విధానం, అడ్మిషన్ల పక్రియలో మా-ర్పులు చేయాలని వైట్‌హౌజ్ కోరింది.



## ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం

- రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం
- రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం
- నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత
- విశాఖలో ఐటీ విస్తరణకు పెద్దపీట
- టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు
- 30 మెగావాట్ల సామర్థంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

3 లో

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

### స్త్రీ సమ్మిట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఏప్రిల్15(పద్మక్రాంతి): వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుకు ఫ్రీ రుణాలు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ.20 వేల కోట్లకు పైగా లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తాజ్ దక్కన్ హోటల్ లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టీ-. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ- కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించి డిప్యూటీ సీఎం.. మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం త-రతరాలుగా జరుగుతూనే ఉందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిందని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహిళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఫ్రీ బస్ స్కీం సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని అన్నారు డిప్యూటీ- సీఎం. సోలార్ ఎ÷-లాంట్ నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించామని, దీంతో సోలర్ ఎ÷-లాంట్ నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం లభించిందని అన్నారు. ఇలాంటి స్త్రీ సమ్మిట్ లతో మహిళా సాధికారత సాధించవచ్చుని పిలుపునిచ్చారు.



## భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

- అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం
- పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను
- తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్15(పద్మక్రాంతి): తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిష-న్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు.

మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు.

మిగతా 3 లో

## పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



కామారెడ్డి,ఏప్రిల్15(పద్మక్రాంతి): ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగుతుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూ-పారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస-్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలే-రు. ద్రవ్యోల్బణం

పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

# నేడు సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు జయంతి

## వితంతు పునర్వివాహం కోసం పోరాడిన మహానుభావుడు

రాజమండ్రి,ఏప్రిల్15(పద్మక్రాంతి):



కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో సామాజిక రుగ్మతలను నిలదీశారు. వాటిని అడ్డుకున్నారు. ప్రజల్లో ఉన్న మూఢాచారాలను నిలదీసారు. తనవంతుగా సంస్కరణలతో ముందుకు సాగారు. వింతతు వివాహాలను ప్రోత్సహించి సమజాంలో ఆడపిల్లలకు రోణగా నిలిచారు. వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లా లోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వలస వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. ఆయన సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడుగా ప్రసిద్ధి. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు. వీరేశలింగానికి నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో యేట బడిలో చేరి, బాలరామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం మొదలైనవి నేర-్చుకున్నాడు. పన్నెండో యేట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుండి, అన్ని తరగతులలోనూ, ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో యేట బాపమ్మ (కందుకూరి రాజ్యలక్ష్మమ్మ) అనే ఎనిమిదేళ్ళ అమ్మాయితో బాల్యవివాహ మయింది. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేసాడు. చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆంధ్ర దేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130 కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు వ్రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు.

# పర్యావరణ విధ్వంసం పట్టని ప్రజలు

- పెరుగుతున్న ఎండలతో జనం అవస్థలు
- మొక్కలు నాటాలన్న స్పృహ లేని సమాజం

న్యూఢిల్లీ,ఏప్రిల్15(పద్మక్రాంతి):



పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగి పోతున్నాడు. ఎండ వేడిమి, వడ గాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉత్తరభారతం అయితే క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండ టంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగ నుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాల్సిఉంది. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో ఉండడం వల్లనే చెట్లను నరికేస్తున్నా చోద్యం చూశారు. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్తితులు చూ-స్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయ-మయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికే స్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతు న్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవుతుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశ-మనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నద అలవాటు కావాలి. మొక్కలను పెంచడం మన బాధ్యత కావాలి.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

- మండుటెండలతో అధిక వాడకం

అమరావతి,ఏప్రిల్15(పద్మక్రాంతి):



ఎపిలో ఇటీవల విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి కూడా తగ్గడంతో సరఫరాలో తీవ్రిబ్బందులు తప్పడం లేదు. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. మార్చిలో గణనీయంగా పెరిగిన ఎండలతో ఇనియోగం ఆ మేరకు పెరిగింది. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. కోతలతో పాటు వినియోగం తగ్గించాలని సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్‌శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమ-యంలో ఇంటి నుంచి బయటకు రావడానికే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల 40 డిగ్రీలకు చేరువవుతోంది. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక మే నెలలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగంటడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రతకు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ- నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది.

అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్యకారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ- సెక్టార్ కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సం-ళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో -క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు-వేసి.. బయటకు వచ్చి డబుల్ స్టాండ్ రాజకీయం చేశారని దుయ్యబట్టారు. డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి టీటీడీపై మాట్లాడతారు... భూమన చరిత్ర ఎవరికి తెలియదు.. ఆయన నాస్తికుడు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో గోవులు చనిపోవడంపై నిన్న టీటీడీ ఈవో వివరించారిన తెలిపారు మంత్రి నిమ్మల. ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. తితిదే ఛైర్మన్‌గా పని చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. తితిదేపై బురద జల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తితిదేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవో శ్యామలరావు కూడా చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ అంశంపై కొందరు కుట్రలు పన్ని ఆరోపణలు చేశారు. సీసీటీ-వీ ఫుటేజీలను బయటపెట్టేసరికి నోళ్లు మూసుకున్నారని అనిత అన్నారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

మొదటి పేజీ తరువాయి




లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

మొదటి పేజీ తరువాయి

స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్దతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు-అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-oదని అన్నారు.

ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బోరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదరాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

మొదటి పేజీ తరువాయి



నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితవ-ఎవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.

రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస-్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిసి చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్దిదారులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి




చేస్తే, డబ్బులు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినూత్న విధానం లబ్ధిదారులకు సమయం ఆదా చేయడమే కాక, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేస్తుందని అంటున్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో కొన్ని మార్గదర్శకాలను కూడా మంత్రి వివరించారు. లబ్ధిదారులు కనీసం 400 చదరపు అడుగులు, గరిష్టంగా 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలి. ఇది లబ్ధిదారులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన గృహాలను అందించడంలో సహాయపడుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లక్షలాది కుటు-ంబాలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోంది. ఈ పథకం రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అంతా ఆశిస్తున్నారు

# రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాలను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం కోసం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాల గురించి వివరించారు. 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, 8 వేల కోట్లతో యువతకు అవకాశాలు, సన్న ధాన్యంపై రూ.500 బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తున్నాయని అన్నారు. సంక్షేమం ఒక ఎత్తైతే, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాలు మరో ఎత్తని ఆయన పేర్కొన్నారు. 'ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటి అంశాలను మేము పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత దశాబ్దాలుగా ఎందరో గొప్ప నాయకులు సాధించలేనివి. మన ప్రభుత్వం ధైర్యంగా, అందరితో చర్చించి, పారదర్శకంగా ఈ లక్ష్యాలను నెరవేర్చిందని విక్రమార్క గర్వంగా చెప్పారు. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ మొదలైందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించాం. ఇది సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ చేసిన గొప్ప అడుగని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో

భూసంస్కరణల వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని, అందుకే దేశంలో సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిందని విక్రమార్క గుర్తు చేశారు. అయితే, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలు గతంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలకు రుచించడం లేదని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయాలు వారి అస్తిత్వానికే సవాల్ విసురుతాయి. అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తూ, ఉన్నది లేనట్టు-, లేనిది ఉన్నట్టు- చిత్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

కంచ గచ్చిబౌలి వివాదంపై కూడా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్‌ను ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయి. వారు ఏనుగులు, పులులు తిరుగుతున్నాయని చెప్పినా, ప్రజలు సత్యాన్ని గుర్తిస్తారని వ్యాఖ్యానించారు.

చివరగా, బహుజన వర్గాలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కుల సర్వే మీ కోసం, మీ హక్కుల కోసం కాంగ్రెస్ చేసింది. మాతో కలిసి నడవండి, బహుజన శక్తిని చాటి చెప్పండని ఆయన కోరారు.

# ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

మొదటి పేజీ తరువాయి

కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసం-మన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు-న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ- రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు- గతేడాది విడుదలైన లాన్సెట్ ఎ÷-లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది. దీని ఆధారంగా గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడాల్సి ఉందన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# క్యాతనపల్లి పుర ప్రజల దశాబ్దాల కల నెరవేరింది

**– రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**







**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 15 (పద్మక్రాంతి):**

క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నెరవేరిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ అన్నారు. క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ ను మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్నీ ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వేలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేసామని పేర్కొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పటికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వంద కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## డివిజన్లో పర్యటించి “భూక్య సుమన్”

### పలు అభివృద్ధి పనుల పర్యవేక్షణ

**మేడిపల్లి,పద్మక్రాంతి:**





బోడుప్పల్ నగరపాలక సంస్థ 21వ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్,వర్క్ఇన్స్పెక్టర్ రాజేష్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాసేపు కాలనీవాసులతో ముచ్చటిస్తూ కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, డివిజన్ పరిధిలో అన్ని కాలనీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎలిగొండయ్య,కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**వరి ధాన్యమును చివరి గింజ వరకు కొంటాం..**

**దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్.**

**పద్మక్రాంతి, ఏప్రిల్ 15, దేవరకద్ర :**



రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పటికి కట్టుబడి ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దేవరకద్ర, నాగారం, గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని తెలిపారు. రైతుల గూడా పండించిన వరి ధాన్యమును మధ్య దళారులకు అమ్మకుండగా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని ఆయన కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. రైతు సంక్షేమ కోసము తన ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. 500 బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ఉదయ్ ధాన్యమును మధ్య దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్యా మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, గోవర్ధన్ రెడ్డి కొండ శ్రీనివాస్ రెడ్డి నరసింహారెడ్డి రాంపండు శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి రవీందర్ రెడ్డి మచందర్ రెడ్డి సురేందర్ రెడ్డి విటల్ రెడ్డి , మార్కెట్ అధికారులు సొసైటీ అధికారులు రైతులు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ యార్డ్ లో వర్షానికి వర్షానికి తడిసిన వరి ధాన్యం ఎమ్మెల్యే పరిశీలించారు. మార్కెట్ యార్డ్ లో రైతులకు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సంబరాలను జయప్రదం చేద్దాం

**రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి,రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి**



**పద్మక్రాంతి, ఏప్రిల్15 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

భారత (తెలంగాణ) రాష్ట్ర సమితి పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25 వ సంవత్సరములో అడుగు పెడుతున్న శుభ సందర్భముగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సంబరాలను జయప్రదం చేద్దామని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి,రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి ఆ పార్టీ శ్రేణులకు, నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో మణికొండలో కార్యకర్తల సన్నహక సమావేశం జరిగింది. ఈనెల 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తి గ్రామ శివారులో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సంబరాల జయప్రదంకై,చలో వరంగల్లు పేరిటజరిగిన కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అందరూ కలసి ఏకగ్రీవ తీర్మన్మముగా చేసి 27 ఏప్రిల్ రోజున ఉదయమే నెక్నంపూర్ కూడలిలో అలాగే పుపాలగూడ ఎల్ ఐ సి కూడలిలో మరియు మణికొండ పరిధిలోని పాత ఆంధ్ర బ్యాంకు కూడలిలో, మర్రిచెట్టు కూడలిలో మొత్తంగా 4 చోట్ల పెద్ద ఎత్తున పార్టీ జండా కార్యక్రమం జరుగుతుందని సీతారాం దూళిపాళ తెలిపారు. తదనంతరంపార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు మణికొండ నుండి ప్రైవేట్ బస్సులలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతీ ఒక్క గులాబీదళ సైనికుడు కలసి కట్టుగా పెద్ద సంఖ్యలో కదం కదం తొక్కితూ తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోసి ప్రమాదాలకు కారణం కావొద్దు.

**జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్.**

**పద్మక్రాంతి, ఏప్రిల్ 15, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు రోడ్లపై ధాన్యాన్ని పంచుకునే విధానంపై ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు. సాధ్యమైనంతవరకు రోడ్లపై ధాన్యాన్ని ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ. డి. జానకి, ఐపీఎస్ తెలిపారు. అతివేగంగా రోడ్లపై ప్రయాణించే వాహనాలు, రోడ్లపై పెట్టిన ధాన్యం గుట్టలను గమనించలేక, ప్రమాదాలకు దారితీస్తున్నాయని వివరించారు. ప్రత్యేకంగా రాత్రి సమయంలో రోడ్లపై ధాన్యాన్ని ఉంచి, నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్ప కనబడక, వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనలు మానవ ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని, గతంలో ఈ విధంగా చాలామంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలు జరిగినట్లు ఆమె తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ.

**సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి.**



**పద్మక్రాంతి, ఏప్రిల్ 15, దేవరకద్ర:**

హైదరాబాద్ లోని నోవటేల్ హొటల్ లో జరిగిన సీఎల్పీ సమావేశం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలోని మినిగొని పల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు తెలుగు విజయకు మొదటి విడత రూ. 100000 (లక్ష) చెక్కును మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రాబోయేది బిజెపి ప్రభుత్వమే..

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి.**

**పద్మక్రాంతి, ఏప్రిల్ 15, ఉమ్మడి మహబూబ్ నగర్, బ్యూరో/ మిడ్జిల్ :**

తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి జోస్యం చెపారు.

కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరై మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాష్ట్రంలో దాదాపు సగం బిజెపి ఎంపీల పాలనలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో పూర్తిగా తెలంగాణ రాష్ట్రం బీజేపీ వశం అవుతుందని, దానికి అనుగుణంగా కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపు నిచ్చారు. కల్వకుర్తి రూరల్ క్రియాశీలక సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది, ఈసమావేశంలో మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, సూర్య కృష్ణ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర రవి గౌడ్,నర్సిరెడ్డి, సురేందర్ గౌడ్, శ్యామ్, కృష్ణారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్లు కృష్ణారెడ్డి, వివేకానంద, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, అంజన్ రెడ్డి,మాయని రాజశేఖర్, నాయకులు వెంకటేష్ యాదవ్, నరేష్ గౌడ్, బాలరాజు గౌడ్, లక్ష్మీనరసింహ, సంతోష్ నాయక్, తాళ్ల మహేష్, జిల్లా మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

**పద్మక్రాంతి, ఏప్రిల్ 15, దేవరకద్ర :**



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో అధ్యక్షులు నరేందర్ రెడ్డి కోరారు. మంగళవారము మండల పరిధిలోని డోకూరు మరియు గోపంపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సింగల్ విండో అధ్యక్షులు నరేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈకార్యాక్రమంలో రామకృష్ణారెడ్డి, కిషన్ రావు, అధికారులు అనధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## రైల్లో నుంచి జారిపడి యువకుడు మృతి..

**పద్మక్రాంతి, ఏప్రిల్ 15, దేవరకద్ర :**



రైలు నుంచి ఒక యువకుడు జారిపడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. అమరచింత గ్రామానికి చెందిన భరత్ అనే యువకుడు రైల్లో ప్రయాణం చేస్తుండగా దేవరకద్ర సమీపంలో రైలు నుంచి జారిపడి మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. మృత దేహాన్ని పోస్టుమార్టం జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై రాజు తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## ఈనెల 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవాలకు భారీగా తరలి రావాలి

**బిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



పద్మక్రాంతి, ఏప్రిల్15 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

ఈనెల 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవాలకు భారీగా తరలి రావాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇన్చార్జ్, రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో ఆపార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు,పార్టీ కుటుంబసభ్యులకు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్తీక్ రెడ్డి ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మార్గ దర్శకాలు వివరించారు. ఈకార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రాముడుయాదవ్, ఆర్గనైజషన్ సెక్రటరీ గంగని రవికుమార్,ఆ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ గారు, సుధాకర్ గౌడ్ , వేంకటేష్, చంద్రశేఖర్, మహేష్, కీర్తికాంత్,మహేందర్, గోవర్ధన్, పెంటయ్య, ఇంతియాజ్, సందీప్, యాదగిరి, ఉదయ్, హరి, మాధవి, మల్లేశ్వరి, జ్యోతి పాల్గొన్నారు.

## మహిళలు శిక్షణలో నైపుణ్యత పెంచుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత**

పద్మక్రాంతి, ఏప్రిల్ 15, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



జడ్చర్ల పట్టణంలో మంగళవారం ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 3 నెలలుగా బ్యూటిషన్ శిక్షణ పొందిన మహిళలకు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె స్వయం ఉపాధితో మహిళలు ఎంతో ఆర్థిక అభివృద్ధి చెందాలని బ్యూటిషన్ కోర్సులో నైపుణ్యత పెంచుకోవాలని, కుట్టు శిక్షణ శిబిరంలో నైపుణ్యత పెంచుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు నలుగురికి ఉపాధి కల్పించవచ్చున్నారు.. నైపుణ్యత వెలికి తీసి ఉపాధి అవకాశాలను పెంపొందించి వారికుటుంబ జీవనాధారానికి చేయూత నిచ్చేతందుకు ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ శిక్షణ కార్యక్రమం దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సతీష్ కుమార్, డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, రేవతి, కోనేటి నరసింహులు, పరమటయ్య, గోపాల్ గౌడ్ గంగాధర్ గౌడ్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.**



రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 15 (పద్మక్రాంతి ప్రతినిధి):

భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా సమీకృత సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్డిఓ సంగీత, ఆర్డీఓలు అనంతరెడ్డి, చంద్రకల, జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి లతో, మున్సిపల్ కమీషనర్లతో,హౌమండలాల ఎమ్మార్వోలతో, భూ భారతి, కొత్త ఆర్ ఓఆర్ చట్టం అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్.ఓ.ఆర్)– భూమి హక్కుల రికార్డు,హౌభూ భారతి – కీలక అంశాలు, భూ భారతి, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు,హౌర్.ఓ.ఆర్. లో తప్పుల సవరణ,హౌవ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం,హౌగ్రామా రెవిన్యూ రికార్డులు వంటి పలు అంశాలపైన రెవెన్యూ అధికారులకు ప్రొజెక్టర్ కలెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు.

భూమిపై ఎవరికి, ఎలాంటి హక్కుల వివరాలు, గ్రావాల వారిగా గ్రామంలో ఉన్న భూమి యజామానులు, వారు కలిగి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డు అని అన్నారు. అంతే కాకుండా దీన్ని భూయజమానుల రికార్డు కూడా అన్నవచ్చున్నారు.హౌటి నుండి ప్రతి భూముల రిజిస్ట్రేషన్ ఈ రికార్డు ఆదారంగానే జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు చేసే మేలు ఏదైన దీని ప్రకారమే అందబడుతాయన్నారు. ఈ రికార్డులో పేరు ఉన్న వారికే భూయాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని స్పష్టం చేశారు. ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని అన్నారు. ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి ఒక్క రైతులకు, పౌరులకు ప్రణాళిక రూపంలో వివరించాలన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి

# ఆధునిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



పద్మక్రాంతి, ఏప్రిల్15 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

అధునాతన బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో ఆధునిక రైస్ మిల్లును వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి ఆధునిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బియ్యం ఎగుమతి విధానంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఒకరోజు సదస్సు జరిగింది.ఈ సదస్సు కి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలోనే వరి ఉత్పత్తిలో ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ప్రస్తుత 2025–26 సంవత్సరంలో రాష్ట్రంలో సుమారుగా 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయిందని ఇది ఒక రికార్డు అని చెప్పారు. ఈ ఘనత కు రైతుల కృషి తో పాటు, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ప్రకృతి సహకారం మరియు నూతన వరి రకాలు అందుబాటులో ఉండటం కారణం అన్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారి ఫిలిప్పయన్స్ కు బియ్యం ఎగుమతి అవుతున్న నేపథ్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బియ్యం ఎగుమతి విధానం అన్న అంశంపై మంగళవారం ఒకరోజు సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైతాంగాన్ని అభినందించారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందనీ,సన్న రకాలకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు పోను, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం పోను, కేంద్ర నిలువల కోసం సుమారు 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు లు పోగా ఇంకా సుమారు 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రాష్ట్రంలో మిగులు ఉంటుందని ఆయన అన్నారు. మిగులు ధాన్యం మార్కెట్ చేయడానికి అన్వేషన్లో భాగంగా ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోని ఫిలిప్పైన్స్ కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడాన్ని సదావకాశంగా తీసుకొని ఆ ప్రభుత్వంతో నేరుగా అవగాహన ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. దొడ్డు రకాలలో ముఖ్యమైన ఎంటియు -1010, ఐ. ఆర్-64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేస్తున్నారని,వీటికి ఫిలిప్పిన్స్ లో అధిక డిమాండ్ ఉందని ఆయన తెలిపారు. వరి సాగు లో ఇటీవల రైతాంగంలో ఆదరణ పొందుతున్న వరి నేరుగా విత్తే పద్ధతి(డిఎస్ఆర్) రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం(ఏడబ్ల్యుడి), తక్కువ రసాయనాలు కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. అదేవిధంగా ఎగుమతికి అనుకూలమైన వరి రకాలను ఉత్పత్తి చేయడానికి రైతులకు తగిన ప్రోత్సాహకాలు, ఎగుమతి దారులకు విధానపరమైన ప్రోత్సాహకాలు ఇస్తామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్డాస్ జానయ్య మాట్లాడుతూ..... ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగుమతి చేసుకునే దేశమేనని,ఎన్నటికీ స్వయం సమృద్ధి సాధించే దేశం కాదు కాబట్టి ఆ దేశాన్ని తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్ గా గుర్తించి ఆ దిశగా చర్యలు తీసుకున్నట్లయితే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరికినట్లేనని చెప్పారు. అంతేకాకుండా, ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఔత్సాహిక ఎగుమతి దారులకు సరఫరా చేసినట్లయితే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమానంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయితే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని మంత్రి సూచించారు. అఖిలభారత రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బి కృష్ణారావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, అపెడా అధికారులు, రైతు నాయకులు, విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ రాజు, వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్ అవార్డు గ్రహీత మరియు ఇటీవల విశ్వవిద్యాలయం నియమించిన యు జి సి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్టర్ సమరేందు మహంతి ఎగుమతుల విధానం అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు.

# వరంగల్ సభతో కాంగ్రెస్ పతనం తద్యం.







## బీఆర్ఎస్ నాయకుల పిలుపు.

పటాన్చెరు, ఏప్రిల్ 15. (పద్మ క్రాంతి):

బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరగనున్న భారీ బహిరంగ సభ నిమిత్తం ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కో ఆర్డినేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, గడిల శ్రీకాంత్ గౌడ్, ఇతర బి.ఆర్.ఎస్ నాయకులు. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను ఖండిస్తూ మాజీ ముఖ్య మంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఈనెల 27వ తేదీ ఆదివారం రోజు వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ కొరకు మంగళవారం పటాన్చెరు పట్టణ పరిధి, మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల %భూా=% ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా సమావేశానికి తరలి వచ్చారు. ఈ సమావేశంలో 27వ తేదీన వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల భారీ బహిరంగ సభ కార్యక్రమం కొరకు దిశానిర్దేశం చేశారు పార్టీ. పార్టీ శ్రేణులు తప్పకుండా ఈ బహిరంగ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, తొంట అంజయ్య యాదవ్, శ్రీధర్ చారి, మిరాజ్ ఖాన్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, సత్యనారాయణ, కొండల్, టెలికం చందు, శ్రీ వేద శ్రీను, శ్యామ్, జయశ్రీ, పద్మ, అజ్మీర్ బేగం, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు



నీటి ఎద్దడి, భూభారతి చట్టం, సంక్షేమ పథకాల అమలుపై అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం. హనుమంతరావు..



పలు శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, ఇతర అధికారులు.

- నీటి ఎద్దడిపై దృష్టి సారించాలి.
- అర్హులకే సంక్షేమ పథకాలు అందాలి.
- అధికారులు సమీక్షలో కలెక్టర్ ఎం. హనుమంతరావు.

పద్మక్రాంతి, యాదాద్రి భువనగిరి జిల్లా :

జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. ముఖ్యంగా వేసవి దృష్ట్యా తాగు నీటి ఎద్దడిపై దృష్టి సారించి ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూభారతి చట్టం, తాగునీటి సమస్యలు, ఇతర ప్రజల సమస్యలపై కలెక్టరేట్లో మంగళవారం అదనపు కలెక్టర్ జీ. వీరారెడ్డితో కలిసి సంభందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి సీజన్ వచ్చే మే, జూన్ నెలలలో సమగ్రమైన తాగునీటి సరఫరా కొరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నీటి ఎద్దడి రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామాల వారిగా తాగునీరు సరఫరాపై ప్రజలతో చర్చించి అవసరమైన చోట యుద్ధప్రాతిపదకన చేతి పంపులకు, బోరుబావులకు మరమ్మత్తులతో పాటుగా అద్దె బోర్లు, నూతన బోరుబావులు తవ్వి మోటారులను బిగించాలని సూచించారు. నీటి సమస్యలు రాకుండా గ్రామ పంచాయితీ, మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరాకు చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదీ లేదని హెచ్చరించారు.

### మొదటి జాబితా ఇందిరమ్మ ఇండ్లు.

పై కప్పు సరిగ్గా లేని, పూరి గుడిసెలలో ఉన్న వారికి అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అర్హతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సిఫారసులు, పైరవీలకు తావు లేకుండా ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలలో కుటుంబ వివరాలను నమోదు చేయాలన్నారు. జాబితాలలో అర్హులను కమిటీ ఆమోదం తర్వాత సంబంధిత స్పెషల్ ఆఫీసర్ వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. ఎల్-1 జాబితాకు భువనగిరి, ఆలేరు ఎంఎల్ ఏల సమక్షంలో జిల్లా ఇంచార్జి మంత్రి అనుమతితో లబ్దిదారుల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

### భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు.

ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టంపై జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 17 నుంచి 30 వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అధికారు లందరూ నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండి కొత్త ఆర్వోఆర్ చట్టం పటిష్టంగా అమలు చేయాలన్నారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని, భూమి ఉన్న వారికి భూదార్ కార్డులను అందజే స్తుందన్నారు. భూభారతి చట్టంపై సదస్సులలో ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని భూ సమస్యలు తెలుసుకొని సులభతర పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ప్రజల భూ సమస్యలకు భూభారతి చట్టంతో శాశ్వత పరిష్కారం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎంపీడీవో, మున్సిపల్ కమీషనర్ కార్యలయాలలో వాటి పత్రాలను అందజేయడనికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మీసేవ ద్వారా వచ్చిన రేషన్ కార్డులు, కుల, ఆదాయ ధృవీకరణ దరఖాస్తులు పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ పూర్తి చేసి దరఖాస్తుదారులకు అందజేయా లన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పీ సీఈవో ఎన్ శోభారాణి, ఆర్డీవోలు ఎం.క్రిష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, డీఆర్డీవో నాగిరెడ్డి, మిషన్ భగీరథ సూరింటెంట్, ఆర్ డబ్ల్యుఎస్ ఈ ఈ కరుణాకర్, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, హౌసింగ్ అధికారులు తదితులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# నిరుపేద "దళిత మహిళ" ఇంటి స్థలం కబ్జా...

- తన ఇంటి కోసం 3ఏండ్లుగా పోరాటం చేస్తున్న దళిత మహిళ
- అధికారుల అండదండలతో యదేచ్ఛగా మరో అక్రమ నిర్మాణం...
- నిలువ నీడ లేక రోడ్డున పడ్డ దళిత కుటుంబం
- మండల తహసిల్దార్ కు బాధితురాలు ఫిర్యాదు

మేడిపల్లి,పద్మక్రాంతి:



తన ఇంటి స్థలం పేపర్లతో బాధితురాలు మహాలక్ష్మి

ధన దాహంతో.. అధికార పార్టీ నేతల అండదండలతో..అధికారుల సంపూర్ణ సహకారంతో ఒకవైపు ప్రభుత్వ భూములను మింగుతూ... మరోపక్క నిరుపేదల ప్లాట్లను ఏదేచ్ఛగా కబ్జా చేస్తూ.. దర్జాగా నాయకులుగా చలామనవతు లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తూ..కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములకు మంగళం పాడుతున్నారు.వీరి కబ్జాల పర్వంలో ఒక నిరుపేద దళిత మహిళ కుటుంబం రోడ్డున పడింది. వివరాల్లోకెళ్తే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ గౌతమ్ నగర్ సర్వే నంబర్ 63/26-38 లో అంబాల మహాలక్ష్మి అనే(మాదిగ) దళిత మహిళ 2018 సంవత్సరంలో ప్లాట్ నెంబర్:700 పి,కొనుగోలు చేసింది అనారోగ్య కారణంతో.. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఇల్లు నిర్మించుకోలేదు. అదే తనకు శాపంగా మారింది. రోజురోజుకు ధరలు పెరుగుతుండడంతో తన కుటుంబ నేపథ్యం పూర్తిగా తెలిసిన కొందరు అక్రమార్కుల కన్ను మహాలక్ష్మి ప్లాట్ పై పడింది.సుమారు 2022 సంవత్సరంలో ప్లాట్ కబ్జా చేయడం,దాంట్లో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణం చేపట్టడం ఇతరులకు అమ్మడం అన్నీ జరిగిపోయాయి. విషయం తెలుసుకున్న బాధితురాలు సంబంధిత అధికారులకు పూర్తి ఆధారాలతో పలుమార్లు ఫిర్యాదులు చేసిన తూతూ మంత్రంగా కూల్చివేసి చేతులు దులుపుకున్నారు.తన ఇంటి కోసం సుమారు 3,4 ఏళ్లుగా దళిత మహిళ పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు.నిరాశ నిస్పృహలకు లోనైన మహాలక్ష్మి గతంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా తన కుటుంబంతో ధర్నా సైతం చేసింది.కానీ కబ్జా కోరుల్లో మానవత్వం లేదు..అధికారుల్లో చలనం లేదు.

ఏప్రిల్ నెలలో వరుసగా సెలవులు రావడంతో ఏప్రిల్ 4వ తేదీన మహాలక్ష్మి ప్లాట్ లో ఇంకో అదనపు నిర్మాణాన్ని చేపట్టారు.శ్రీరామనవమి పూలే జయంతి,అంబేద్కర్ జయంతి సెలవు రోజులను ఆసరాగా చేసుకుని అక్రమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసి రంగులు వేశారు. చేసేది ఏమీ లేక బాధితురాలు మరో మారు మండల తహసిల్దార్ హసీనాకు కు తన గోడును విన్నవించి ఫిర్యాదు చేశారు.




ఎమ్మార్వో ఆఫీస్ ముందు కుటుంబ సభ్యులతో ధర్నా

ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ తనకు ప్లాట్ అమ్మినవారే నేడు కబ్జా చేసి ఇతరులకు మళ్లీ అమ్ముకోవడం దురదృష్టకరమని దాంతో తన కుటుంబం నిలువ నీడ లేక రోడ్డున పడ్డామని,రోజు వారి కూలి మేస్త్రి గా అన భర్త సంపాదన తన వైద్య ఖర్చులకు సరిపోవడం లేదని, దిన దిన గండంగా గడుపుతున్న తన కుటుంబం ఉన్న ఒక ప్లాటు కబ్జా కావడంతో మానసికంగా తీవ్ర పుత్తిడిపి లోన్ అవుతున్నామని తనకు న్యాయం జరుగుతుందని, అధికారులపై నమ్మకం ఉందని కచ్చితంగా ఆక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హసీనా స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు.నిజంగా ఆ దళిత మహిళలకు అధికారుల సహకరిస్తారా?న్యాయం జరుగుతుందా? కాలమే సమాధానం చెబుతుంది వేచి చూద్దాం...!



గతంలో నిర్మించిన అక్రమ నిర్మాణం



మహాలక్ష్మి ప్లాట్ లో నేడు మరో అక్రమ నిర్మాణం

## ప్రతి బస్తాకు తూకం, బరువు తీయటం వల్ల రైతులకు నష్టం.

పద్మక్రాంతి, ఏప్రిల్ 15, మహబూబ్ నగర్ బ్యూరో/మిడ్జిల్:



ప్రతి బస్తాకు తూకం, బరువు తీయటం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం బి. బాలకృష్ణ తెలిపారు. మార్కెట్ అధికారులు లేబర్ సంఘాలతో కుమ్మక్కై రెండు సంవత్సరాల ఒక్కసారి రేట్లు పెంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సంటర్లలో తూకం సమయాల్లో హమాలీ చార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం చార్జీలు రైతుల ఖాతాలో జమచేయాలని కోరారు.

ఒక క్వింటాలుకు దాదాపు రూ. 45 ఖర్చును, ప్రభుత్వం తగ్గించాలన్నారు. లేనిపక్షంలో ఈ ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని, లేని పక్షంలో మారో రైతు ఉద్యమం తప్పదని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలవర్ధన్ గౌడ్, బుక్క నవీన్, మురళి కృష్ణ పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా ఎల్లమ్మ బోనాలు

పద్మక్రాంతి, ఏప్రిల్15 (చేవెళ్ల- ప్రతినిధి):



చేవెళ్ల మండలం కమ్మేట గ్రామంలో గౌడ సంఘం నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి గ్రామంలోని నిర్వహించిన ఎల్లమ్మ తల్లికి బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మకు పోతురాజుల ఊరేగింపులతో గ్రామ ప్రజలకు కోలాహలంగా గ్రామంలో నుండి ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపు జరిగింది.గ్రామ ప్రజలందరూ కలిసి ఎల్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనంతో నైవేద్యం చేసి ఎల్లమ్మకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమం గ్రామ ప్రజలు యువకులు , పెద్దలు ఊరు ప్రజలంతా పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. తర్వాత అన్నదాన కార్యక్రమంలో వచ్చిన భక్తులందరూ అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి దగ్గర తమ కోరుకున్న కోరికలు నెరవేరాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు.కమ్మేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన రేణుకా ఎల్లమ్మ బోనాలు ఉత్సవాల్లో గౌడ సంఘం పెద్దలు, గ్రామపెద్దలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని బలహీనపరచడానికి బిజెపి కుట్ర



**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అడుగడుగునా ఘన స్వాగతం పలికిన**

**సిద్దాపూర్ గ్రామస్తులు మరియు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికిన గిరిజన మహిళలు**

కొత్తూరు, ఏప్రిల్ 15 ( పద్మక్రాంతి ప్రతినిధి)

కొత్తూరు మండలం చింతగట్టు తండా, వైయం తండా, పులిచెర్లకుంట తండా, సిద్దాపూర్, ఎస్బీపల్లి, కొడిచెర్ల గ్రామాల్లో కొనసాగిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్..చట్ట సవరణల పేరుతో భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందనీ ఆరోపణ..

సిద్దాపూర్ భూముల వ్యవహారంపై ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు..

హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ఇన్చార్జి జైపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, ఎస్బీ పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్..దేశంలో రాజ్యాంగ విచ్చిన్నానికి కుట్ర జరుగుతోందనీ.. కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మంగళవారం వైఎం తండాలో మొదలై చింతగట్టు తండా, పులిచెర్లకుంట తండా, సిద్దాపూర్, ఎస్బీ పల్లి గ్రామాల మీదుగా సాగి కొడిచెర్ల గ్రామంలో ముగిసింది. ఆయా గ్రామాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం చట్ట సవరణల పేరుతో ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, ప్రశ్నించే హక్కులను హరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీజీ కలలుగన్న భారత ప్రజాస్వామ్యం కోసం డా.బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగ మూల సూత్రాలకు భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కుట్రను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు.

### తప్పు నిరూపిస్తే గుడిచుట్టు తిరుగుతా..

సిద్దాపూర్ టీజీఐఐసి భూముల వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోందనీ ఎమ్మెల్యే అన్నారు. ఇందిరా గాంధీ హయాంలో పేదల కోసం పంచిన భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమ్ముకుందని విమర్శించారు. ఈ భూముల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ సాగుతుందని, దోషులను ఎట్టి పరిస్థితులు విడిచిపెట్టేది లేదని పేర్కొన్నారు.



ఈ వ్యవహారంపై పురోగతి లేదని.. ఇంకా ఏదో జరిగిందని "కారు" కూతలు కూసే నాలిలి దమ్ముంటే నిరూపించాలని, తడిబట్టలతో గుడిచుట్టూ తిరగడానికి సిద్ధమనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, జడ్పీటీసి మాజీ సభ్యుడు శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, ఎస్బీఐ మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, మల్లారెడ్డి, కాజా, రాశుల జంగయ్య, మాజీ ఎంపీటీసీ రామచందర్, రాందాస్ నాయక్, దయానంద గుప్తా పాల్గొన్నారు.

## పేరిణి నాట్య కళాకారులకు ఉచిత శిక్షణ శిభిరం

పద్మక్రాంతి, ఏప్రిల్15 (రాజేంద్రనగర్ ప్రతినిధి):



తెలంగాణ భాష,సాంస్కృతిశాఖ మరియు శ్రీ మణిద్వీప ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంయుక్తంగా పేరిణి నాట్య కళాకారులకు ఉచితంగా 40 రోజుల నాట్యశిక్షణ శిభిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఈ ఉచిత పేరని నాట్య శిక్షణ శిబిరానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ జడ్పీహెచ్ఎస్, కాళీ మందిర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మొయినాబాద్ మండల్ కోల్కట్ట జడ్పీహెచ్ఎస్ ఎందు ఈ పేరని నాట్య శిక్షణ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ మరియు శ్రీ మణిద్వీప ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పేరణి నాట్యం యందు ఆసక్తి కలిగిన కళాకారులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 40 రోజులపాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విష్ణు పార్మసీ కాలేజ్ టాపర్ గా వనం తేజస్విని:

మెదక్, ఏప్రిల్ 15 (పద్మక్రాంతి ప్రతినిధి):



మెదక్ జిల్లా, నర్సాపూర్ లోని విష్ణు పార్మసీ లో గత 4 సంవత్సరాలుగా విద్యనభ్యసిస్తున్న చిన్నశంకరం పేటకు చెందిన పద్మశాలీ ముద్దుబిడ్డ వనం తేజస్విని కాలేజీ టాపర్ గా నిలిచింది. ఈసందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ... తాను బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో ఉంటూ విద్యానభ్యసించానని పేర్కొన్నారు. కాలేజ్ టాపర్ గా నిలిచినందున హాస్టల్ మేడం గాయత్రి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జగదీశ్వర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# తెలంగాణలోని ఆయిల్ ఫామ్ పంటల తీరును తెలుసుకున్న కేంద్ర బృందం.

## సాగు విధానం పై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర ప్రభుత్వ బృందం.





రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 15,(పద్మక్రాంతి ప్రతినిధి):

మహేశ్వరం మండలంలోని మన్సాన్ పల్లి, గట్టుపల్లి గ్రామాలలోని ఆయిల్ పామ్ తోటలను కేంద్ర ప్రభుత్వ బృందం సందర్శించింది. రైతులు చేస్తున్న ఆయిల్ పామ్ సాగు, అందులోని అంతర పంటల సాగు విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. డైరక్టరెట్ ఆఫ్ ఆయిల్, సీడ్స్, రిసెర్చ్ డైరక్టర్ డా. పొన్ను స్వామి, తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ జాయింట్ డైరక్టర్ సరోజిని మాట్లాడుతూ..

ఏ పంటకు లేని విధంగా ఆయిల్ పామ్ పంటకు చట్టం కలిగి ఉందని, రైతులు మార్కెటింగ్ గురించి దిగులు పడాల్సిన ఆవసరం లేదని కేంద్ర బృందానికి వారు చెప్పారు. రంగారెడ్డి జిల్లాలో పండే వాటికి వాల్యు ఆయిల్ అనే కంపేనితో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. పంట వేసిన నాలుగు సంవత్సరాల తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కంపెని 10, 15 కిలో మీటర్లకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి పంట కొనుగోలు చేస్తారని చెప్పారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి సురేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వం. ఆయిల్ పామ్ కు ఇచ్చె రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు వివరించారు. అయిల్ పామ్ పంట వెసుకోవాల నుకునే రైతుల నుంచి ఈనెల ఆఖరి తేదీ వరకూ ధరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన ఆధికారి సురేశ్, ఎడిహెచ్ కిషన్ రావు, డివిజన్ ఉద్యాన అధికారి సౌమ్య, అశ్వారావు పేట్ సైంటిస్ట్ విజయ కృష్ణ, వాల్యు అయిల్ వైస్ చైర్మన్ రామ్మోహన్, ఏరియా మేనేజర్ ప్రమోద్, ఫీల్డ్ ఆఫీసర్ మల్లెశ్, రైతులు హనుమంత్ రెడ్డి, సామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పర్యవేక్షణ పై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.





**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.**

రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 15, (పద్మక్రాంతి ప్రతినిధి):

ఇందిరమ్మ ఇండ్ల పర్యవేక్షణ పై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.

మంగళవారం జిల్లా సమీకృత సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, రాజీవ్ యువ వికాసం స్కీం, ఎల్.ఆర్ఎస్, స్టిచ్చింగ్ ఆఫ్ స్కూల్ యూనిఫాం లపై మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ముందుగా ఇందిరమ్మ ఇండ్లపై మాట్లాడుతూ.. మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ డ్రైవ్ లో భాగంగా మే 5 వరకు లబ్దిదారులను సెలక్షన్ ఫైనల్ చేయాలన్నారు. దీని కోసం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. రేపటి లోగా నియెజవర్గం ప్రకారం ఎల్జిబిలిటీ క్రైటీరియా ఫైనల్ చేయాలని అధికారులకు ఆదేశించారు.హౌ ఎలిజిబిల్ క్రైటీరియా ప్రకారం అదనంగా 20 శాతం లబ్దిదారుల డేటాను అధికారుల వద్ద ముందస్తుగా తయారు చేసుకోని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 20 లోపు లిస్ట్ ఫైనల్ చేయాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు ఫైనల్ లిస్ట్ ను కలెక్టర్ లాగిన్ లోకి పూష్ చేయాలని, ఆ తరువాత మే 5న జిల్లా ఇంచార్జ్ మంత్రికి అందజేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రతి అధికారు ఫీల్డ్ లోకి వెళ్లి ఎంక్వాయిరీ చేయాలని, 17 నుండి 20 వరకు ఇందిరమ్మ కమిటీల ద్వారా వచ్చిన లిస్ట్ ని వెరిపై చేసుకోవాలని అన్నారు. బెనిఫిషరీ విషయంలో అవకతవకలు జరుగకుండా చూడాలని అవకతవకలు జరిగినట్లు వస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

### సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కల్గొద్దు.

సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండాలన్నారు.హౌచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. వేసవికాలంలో త్రాగునీటికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.హౌమిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు నీటి లీకేజీలు, పైప్ లైన్ డ్యామేజ్ సమస్యలు తెలిసిన వెంటనే 24 గంటల్లో సమస్యలు పరిష్కరించే విధంగా ముందుండాలన్నారు. ఎక్కడ సమస్య తలెత్తిన అధికారులపై చర్యలు చేపడుతాన్నారు.హౌ హాబిటేషన్ లో నీటి సమస్యలు తలెత్తినట్లయితే ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి వాటికి కావాల్సిన బడ్జెట్ ను వెంటనే విడుదల చేసే విధంగా జిల్లా కార్యాలయం నుండి చర్యలు తీసుకోని అందించడం జరుగుతందన్నారు. గ్రామాల్లోని బోర్లు, మిషన్ భగీరథ నీరు, అవసరం రిత్య హైరింగ్ చేసుకునే విధానం ఉన్నట్లయితే వెంటనే పరిష్కారం చూసే దిశగా అధికారులు ముందుకు పోవాలన్నారు.హౌప్రతి హ్యాబిటేషన్ లో నీటిని వృధా చేయడకుండా సిస్టమెటిక్ గా ప్రతి రోజు ప్రణాళిక తో నివేధిక అందించాలన్నారు.

### రాజీవ్ యువ వికాసంపై.

బిసి, యస్ సి, యస్టీ, మైనారిటీ వెల్ఫ్వేర్ లో వచ్చిన అప్లికేషన్ల గడువు నేటి తో పూర్తయిందన్నారు. యంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లు వార్డ్, విలేజ్ వైజ్ గా సార్టౌట్ చేసి, వాటిని 1 నుండి 50, 50 నుండి 100, 100 నుండి 150.... సమకూర్చుకోవాలన్నారు. వెరిఫైయర్ కి సంబంధించి గంట ఓరియంటేషన్ నిర్వహించి, జీవో, అప్లికేషన్లపై అవగాహణ కల్పించాలన్నారు.హౌటిని పరిష్కరించడానికి 16 తారీఖు నుండి 17 తారీకు వరకు ఎంక్వాయిరీ స్టార్ట్ చేయాలన్నారు. ఈ నెల చివరి వరకు వెరిఫికేషన్ పూర్తి కావాలని, డెడ్లైన్ ఏప్పిల్ 30 తారీఖు అని అన్నారు.

### స్టిచ్చింగ్ ఆఫ్ స్కూల్ యూనిఫాం

ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రాపర్ గా యూనిఫాం అందించేందుకు యం.ఇఓలు, హెడ్ మాస్టర్లు, ఏవియంలు శ్రద్దగా పనిచేయాలన్నారు. గత సంవంత్సరం యూనిఫాం కుట్టు విధానంలో వచ్చిన సమస్యలపైన మరల రాకుండా ప్రతి విద్యార్థిని, విద్యార్థికి సైజ్ తీసుకోని కుట్టించాలన్నారు. అప్పుడే వారికి మెరుగైన దు-స్తులను అందించిన వారమౌతామన్నారు. కొలతల విషయంలో ఎలాంటి అశ్రద్ద వహించిన సహించేదే లేదని తెలిపారు. యూనిఫాం లో క్వాలిటీ, కాంటిటీ విధానం తప్పకుండా పరిశీలించాలన్నారు. విటిపై ప్రత్యేక శ్రద్ద తో పాటు యూనిఫాం అందించే టార్గెట్ ను కూడా సమయంలో రీచ్ అవ్వాలని అన్నారు.హౌ

ఈ సమావేశంలో డిఆర్డీఓ శ్రీలత, పిడిహౌసింగ్ నాయక్, సిపిఓ సౌమ్య, మిషన్ భగీరథ అధికారులు, విధ్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓలు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిసిల రాజకీయ చైతన్య మార్పుకోసమే మాస్.

## మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకుడు కటకం నర్సింగరావు.





రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 15,(పద్మక్రాంతి ప్రతినిధి):

బిసిలను ఏకం చేసి బీసీల రాజ్యాధికారం తీసుకురావడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక సభ్యుడు గడ్డం నర్సింహా గౌడ్, వ్యవస్థాపకుడు కటకం నర్సింగరావు లు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబీషన్ గ్రౌండ్ లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి మేధావులు, ఆలోచనపరులు, విజ్ఞులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో బిసిలను చైతన్య పరిచి బీసీల రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలని కోరారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్న ఉత్పత్తి సేవా కూలాలు కుల వృత్తులుగానే మిగలడంతో వారి జీవి ప్రశ్నార్థకంగానే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యధికారం సిద్ధిస్తేనే సమాజంలోని సగభాగానికి పైగా ఉన్న బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. వందల సంవత్సరాల సామజిక చరిత్రలో అనేక మార్పుల తర్వాత కులం పునాదులు నేటికి చెక్కుచెదలదన్నారు. అగ్ర కులాలు వృత్తి కులాలను అణగదొక్కుతూ ముందుకు వెళ్లడంతో బీసీలు వెనకబడ్డారన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ జర్నలిస్ట్ వెంకట్ నారాయణన్, దొంత ఆనందం, గడ్డం తులసి రాందాస్, తడక యాదగిరి, కొండల్ రావ్, పి. శ్రీనివాస్, అనుముల జగన్, దాసోజు లలిత, జూలూరి శంకర్, అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, రచయితలు మేధావులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావొద్దు.

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**




మెదక్ జిల్లా, ఏప్రిల్ 15,(పద్మక్రాంతి ప్రతినిధి):

త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో వేసవిలో త్రాగునీటి సరఫరా, ,ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎంపిఓ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చే వరకు త్రాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు.

వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో దారిద్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా, ఏప్రిల్ 15,(పద్మక్రాంతి ప్రతినిధి):



భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో భూభారతి చట్టం, జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణ తీరు పై అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..భూ భారతిలో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈచట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేటినుంచి జపాన్ పర్యటనకు సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్15(పద్మక్రాంతి):



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం సమావేశ మవుతుంది. రాష్ట్రంలో పెట్టు-బడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపనున్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక




# విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా రామరామ సాంగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో –టె–ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర –టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

# అమీర్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి



కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమీర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు. దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టు–గా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్–లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూ–స్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది. కొంతకాలంగా వంశీ పైడిపల్లితో పాన్ ఇండియా ట్రావెల్ చేస్తున్న దిల్ రాజు నే ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టుగా చెబుతున్నారు.

## కథ కోసం నానా తంటాలు పడతా: నాగ్ అశ్విన్



'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా –ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా రాసుకోవాలి. ఎక్కడా రాని పాయింట్ గురించి సినిమాలు తీయాలని అన్నారు.

# కథను నమ్మితే... ఇక రంగంలోకి దిగిపోతా

## నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ




విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూ–సుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్, 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహా–రాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు–
మరో రెండు తమిళ ప్రాజెక్ట్‌లు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు మరో మర్డర్ మిస్టరీలో నటిస్తున్నాను.

# గుడ్ బ్యాడ్ అగ్లీలో ఇళయారాజా పాటలు రీమిక్స్

## మైత్రీ మూవీ మేకర్స్‌కు రాజా నోటీసులు



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా నోటీసులు పంపారు. తెలుగులో అగ్రగామి సంస్థగా సినిమాలు రూపొందిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో తమిళ సినిమా పరిశ్రమలో అడుగుపెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా యంగ్ డైరెక్టర్ ఆదిక్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ పై ఏఇ÷ఖ సినిమాను నిర్మించారు. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బెస్టర్ హిట్ టాక్ తెచ్చుకుని రికార్డ్ స్థాయి కలెక్షన్స్ రాబడుతోంది.
అయితే ఈ సినిమాలో కొన్ని సీన్స్ లో ఒకప్పటి తమిళ్ సినిమాలలోని ఇళయరాజా సంగీతం అందించిన సాంగ్స్ ను గుడ్ బ్యాడ్ అగ్లీలో వారిని రీమిక్స్ చేసి ఉపయోగించారు. ఆ సదరు సీన్స్ థియేటర్స్ లో ఫ్యాన్స్ ఆ సాంగ్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు సంబంధించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తన పాటను అనధికారికంగా వాడుకోవటం పై ఇళయరాజా ఆగ్రహం వ్యక్తం చేసారు. సినిమాలో తన పాటలు వాడడం పై నోటీ–సులు ఇచ్చారు ఇళయరాజా. నష్టపరిహారం కింద తనకు ఐదు కోట్ల రూపా–యలు చెల్లించాలంటూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు నోటీ–సులు పంపారు ఇళయరాజా. అదే విధంగా గుడ్ బ్యాడ్ అగ్లీలోని మూడు పాటలను వెంటనే నిలిపివేయాలని మరియు 7 రోజుల్లోగా చిత్ర బృందం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇళయరాజా డిమాండ్ చేసారు. మరి ఇప్పుడు మైత్రి మూవీ మేకర్స్ ఈ నోటిసులపై ఎలా స్పందిస్తారో చూడాలి.

# కొత్త చిత్రాలతో సందడి



## న్యూ ఇయర్ సందర్భంగా పలు ప్రాజెక్టులు

ఉగాదితో తెలుగువారందరికీ కొత్త సంవత్సరం ప్రారంభమైనట్టు– కేరళ, తమిళనాడు ప్రాంత వాసులకు ఏప్రిల్ 14తో నూతన సంవత్సరం మొదలైంది. ఈ విషును తారలంతా ఘనంగా సెలబ్రేట్ చేసారు. ఈ సందర్భంగా కోలీవుడ్, మాలీవుడ్ హీరోలు తమ రాబోయే చిత్రాలకు సంబంధించి అప్ డేట్స్ షేర్ చేసుకున్నారు. అమరన్ తో సూపర్ హిట్ కొట్టిన శివ కార్తికేయన్ తాజాగా మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తున్నసినిమా మదరాసి రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేసింది యూనిట్. సెప్టెంబర్ 5కే థియేటర్లలో బొమ్మ



రాబోతుంది.మాలీవుడ్ స్టార్ యాక్టర్.. నివిన్ పౌలీ విషు సందర్భంగా ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. బేబీ గర్ల్ అనే మూవీకి ఏప్రిల్ 14న కొబ్బరి కాయ కొట్టారు. ఫస్ట్ కుంచికో బొబన్ హీరోగా అనుకుంటే ఆయనకున్న కమిట్‌మెంట్స్ వల్ల డేట్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నివిన్ చెంతకు చేరింది. 2023లో మలయాళంలో వచ్చిన గరుడన్ ఫేం అరుణ్ వర్మ ఈ చిత్రానికి దర్శకుడు. ఫహాద్ ఫజిల్, కళ్యాణీ ప్రియదర్శన్ జంటగా నటిస్తోన్న మూవీ ఒదుం కుతిరా చదూం కుతిరా ఫస్ట్ లుక్ పోస్టర్ విషు సందర్భంగా రిలీజ్ చేశారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో క్రేజీ వెడ్డింగ్ స్టోరీగా తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ అల్తాఫ్ సలీమ్. అలాగే తెలుగులో ఈగ తరహాలో మలయాళంలో ÷–లపైతో సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. లవ్లీ అనే –టైటిల్‌తో తెరకెక్కుతోన్న మూవీ నయా అప్డేట్ వచ్చింది. ఈ సినిమాను గతంలో ఏప్రిల్ 4న విడుదల చేయాలనుకోగా ఇప్పుడు మే 4కు పోస్ట్ పోన్ అయిందని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు. మొత్తానికి పండగ కానుకగా సినిమాల విశేషాలను ప్రేక్షకులతో షేర్ చేసుకున్నారు మేకర్స్.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.